నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 30, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## డిప్యూటీ సీయం ను కలిసిన జగన్నాధపురం రైతులు



2 లో..

# డిప్యూటీ సీఎం హోదాలో మధిర నియోజకవర్గానికి భట్టి




మధిర :సూర్య (మేజర్ న్యూస్) పార్టీ విధేయతకు, నీతికి నిజాయితీకి నిలువెత్తు రూపం భట్టి విక్రమార్క మల్లు. క్రమశిక్షణకు మారు పేరు, పార్టీ పట్ల అంకితభావం, కష్టపడే మనస్తత్వం కలిగిన విక్రమార్క ఎన్ ఎస్ యు ఐ కార్యకర్త నుంచి అంచలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కోసం ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మండుటెండలో పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో తనదైన పాత్రను పోషించారు.

డిప్యూటీ సీఎం హోదాలో మొదటిసారిగా మధిర నియోజకవర్గానికి వచ్చిన భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం ఎరుపాలెం మండలం జమలాపురం గ్రామంలో వేంచేసి ఉన్న కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నుండి డిప్యూటీ సీఎం దాక.. భట్టి ప్రయాణం



2 లో..

## ఆరుగ్యారంటీల అమలకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి



2 లో..

## పట్టణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే మాలోత్ మాలోత్ రాందాస్ నాయక్



2 లో..

## ప్రజాపాలన దరఖాస్తులకు ఆదాయ, కుల పత్రాలు అవసరంలేదు

- ఆధార్‌కార్డులో సవరణలు అవసరం లేదు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



8 లో..

## ప్రజా పాలన షెడ్యూల్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో)** ప్రజాపాలన మూడవ రోజు (30-12-2023) శనివారం జిల్లాలో 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 117 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండల/గ్రామ/మున్సిపాలిటీలలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్ లో 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు బోనకల్ మండలం బోనకల్, చిరునోముల, చింతకాని మండలం చిన్నమండవ, కొదుమూరు, ఏన్కూరు మండలం సూర్యాతండా, రాజలింగాల, కల్లూరు మండలం బత్తులపల్లి, మర్లపాడు, పాయపూర్, కామేపల్లి మండలం బర్లగూడెం, కొమ్మినేపల్లి, ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి, ఆరెకోడు, కొణిజర్ల మండలం ఉప్పలచలక, గోపవరం, కూసుమంచి మండలం కిష్టాపురం,మల్లెపల్లి, బోడియాతండా, మధిర మండలం నాగవరప్పాడు, అల్లినగరం, మధిర మున్సిపాలిటీ 15వ వార్డు, ముదిగొండ మండలం ముత్తారం, మేడేపల్లి, నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం, కొంగర, పైనంపల్లి, పెనుబల్లి మండలం టేకులపల్లి, కొత్తకారాయిగూడెం, రఘునాధపాలెం మండలం కోటపాడు,



2 లో..

# డిప్యూటీ సీఎం హోదాలో మధిర నియోజకవర్గానికి భట్టి...



ఎమ్మెల్సీగా గెలుపొంది చీఫ్ విప్పుగా, డిప్యూటీ స్పీకర్గా, సీఎల్పీ నేతగా సమర్థవంతమైన పరిపాలన అనుభవం సాధించి సీఎం స్థాయి వరకు ఎదిగినప్పటికీ పార్టీ అధిష్టానానం డిప్యూటీ సీఎం గా ఇచ్చిన బాధ్యతను అంగీకరించిన విధేయుడు.

ప్రస్తుతం ఖమ్మం జిల్లా మధిర శాసనసభ నియోజకవర్గం నుంచి నాలుగోసారి శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2009, 2014, 2018, 2023 ఎన్నికలలో శాసన సభ సభ్యునిగా ఎన్నికయ్యారు. 2007లో ఎమ్మెల్సీగా గెలుపొందారు. విక్రమార్క 2009 నుండి 2011 వరకు ఉమ్మడి ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్గా ఉన్నారు. 2011 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు డిప్యూటీ స్పీకర్గా కూడా పనిచేశారు,

భట్టి రాజకీయ జీవితం ఎన్ఎస్ యుఐ కార్యకర్త నుంచి ప్రారంభమైంది. భట్టి సోదరులు దివంగత నేత మల్లు అనంత రాములు గారు కాంగ్రెస్ పార్టీలో చిరకాలం సేవలు అందించారు. వారు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పిసిసి అధ్యక్షులుగా, ఎఐసిసి కార్యదర్శిగా పార్టీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. వారి ఆకాంక్షలను కొనసాగిస్తూ.. రాజకీయ అరంగ్రేటం చేసిన భట్టి గత నాలుగు దశాబ్దాలుగా పార్టీలో కార్యకర్త స్థాయి నుండి నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఎదిగారు. అధిష్టానం మాటనే పరమవిదిగా పాటిస్తూ నేడు ముఖ్యమంత్రి పదవి చేపట్టాడానికి అన్ని అర్హతలు ఉన్న నేత భట్టి విక్రమార్క అధిష్టానం అభీష్టం మేరకు డిప్యూటీ సీఎం గా బాధ్యతలు స్వీకరిస్తున్నారు

రాష్ట్రంలో వైఎస్సార్ తర్వాత పాదయాత్ర చేసి అంతా ప్రజాదరణ పొందిన నాయకుడు భట్టి విక్రమార్క రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల గురించి అవగాహనతో పాటు రాష్ట్ర వనరుల పైన, రైతంగాం సమస్యల పైన, తాడిత పీడిత అణగారిన వర్గాల స్థితిగతులు, భూ నిర్వాసితులు, విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పనలో మరియు ఇతర అన్ని రంగాల పైన అపారమైన అనుభవం, తెలివి గల నాయకుడు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా కాంగ్రెస్ పార్టీ విలువలకు కట్టుబడి క్రమశిక్షణ గల నాయకుడుగా ఆదర్శంగా నిలిచారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అత్యంత కీలకంగా వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రజలకు భట్టిని మరింత దగ్గర చేసింది నాడు భట్టి డిప్యూటీ స్పీకర్ గా ఉన్నపుడే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు పై శాసన సభ/ శాసన మండలి లో సంతకం చేసి ఆమోద ముద్ర వేసిన ఘనత భట్టి విక్రమార్కది. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ ల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకురావడంలో కీలక భూమిక పోషించారు.

గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులను ఎత్తి చూపుతూ అసెంబ్లీ లో ప్రశ్నించడం తో పాటు వారి విధానాలకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీసిన నాయకుడు భట్టి విక్రమార్క.

2018 ఎన్నికలో 18 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే 12 మంది ఎమ్మెల్యేలు నాడు తెరాస పార్టీలో చేరినప్పుడు కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ కార్యకర్తలను, నాయకులను కాపాడుకుంటూ వచ్చిన నాయకుడు భట్టిరాహుల్ గాంధీ గారు చేసిన భారత్ జోడో పాదయాత్ర దేశమంతా విజయవంతం అవ్వడంతో రాష్ట్రంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొదలు పెట్టి ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు అలుపెరగని బాటసారిగా 1365 కిలోమీటర్లు, 109 రోజులు పాదయాత్ర చేసి పార్టీ కార్యకర్తలో ధైర్యం నింపడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు భరోసా కల్పించే విధంగా తన పాదయాత్ర చేసి, రైతులను, మహిళలను, యువకులను, వృద్ధులను, యువకులను, పేద వారిని, అణగారిన, బలహీన, మైనార్టీ, వెనుకబడిన వర్గాల ప్రజలందరినీ కలిసి వారి కష్టాలను విని వారికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్య స్థాపనలో వారికి సంక్షేమ పథకాలతో ఏ విధంగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుంది అని అన్ని వర్గాల ప్రజలకు వివరించి చెప్పి వారి ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ప్రజలకు భరోసా కల్పించి, ధైర్యం చెప్పారు ఆ నమ్మకమే నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ తో గెలిచే విధంగా ఉపయోగపడింది.

నిజాయితీ, విధేయతకు మారు పేరుగా, ఏనాడూ కూడా పార్టీలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా హుందాగా వ్యవహరించిన తీరు భట్టి విక్రమార్కది. తన సత్ప్రవర్తనతో బాధ్యతాయుతంగా వ్యవహరించి పార్టీని ఈ రోజు శిఖరానికి చేరువలో తీసుకువచ్చిన ఘనతను సొంతం చేసుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న స్థితిగతుల పైన అవగాహన, అనుభవం, అభివృద్ధి పైన విజన్ ఉన్న నాయకుడు.

## ప్రజా పాలన షెడ్యూల్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఈర్లపూడి, కామంచికల్, సత్తుపల్లి మున్సిపాలిటీ 7వ వార్డు, 8వ వార్డు, సత్తుపల్లి మండలం బుగ్గపాడు, సింగరేణి మండలం దుబ్బతండా, చీమలపాడు, గుట్టకిందిగుంపు, తల్లాడ మండలం మిట్టపల్లి, అన్నారుగూడెం, తిరుమలాయపాలెం మండలం హైదరసాయిపేట, ఎర్రగడ్డ, కాకరవాయి, వేంసూరు మండలం రాయుడుపాలెం, లింగపాలెం, వైరా మండలం పాలడుగు, కెజి సిరిపురం, వైరా మున్సిపాలిటీ 5 వ వార్డు, ఎర్రుపాలెం మండలం నర్సింహాపురం, పెద్దగోపవరం, మధ్యాహ్నం షెడ్యూల్ లో 2.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బోనకల్ మండలం ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం, చింతకాని మండలం సీతంపేట, వందనం, ఏన్కూరు మండలం హిమాంనగర్, ఆరికాయలపాడు, కల్లూరు మండలం కప్పలబందం, తెలగారం, వీనవల్లి, కామేపల్లి మండలం మద్దులపల్లి, కొమ్మినేపల్లి, ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి, తీర్దాల, కొణిజర్ల మండలం గుబ్బగుర్తి, లింగగూడెం, కూసుమంచి మండలం పోచారం, గోరిలపాడు తండా, నర్సింహులగూడెం, మధిర మండలం మల్లారం, రాంచంద్రపురం, మధిర మున్సిపాలిటీ 6 వ వార్డు, ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురం, కట్టకూరు, నేలకొండపల్లి మండలం శంకరగిరి తండా, అప్పలనర్సింహాపురం, పెనుబల్లి మండలం పార్దసారథిపురం, కర్రిగూడెం, రాంచందర్రావు బంజర, రఘునాథపాలెం మండలం కోయచెలక, హరియాతండా, పువ్వాడనగర్, సత్తుపల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు, 9 వ వార్డు, సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి, సింగరేణి మండలం రేగులగూడెం, నానునగర్తండా, భాగ్యనగర్తండా, తల్లాడ మండలం నూతనకల్, అన్నారుగూడెం, తిరుమలాయపాలెం మండలం జల్లెపల్లి, కొక్కిరేణి, కాకరవాయి, వేంసూరు మండలం మద్దులగూడెం, వైరా మండలం కొండకొడిమ, నారపనేనిపల్లి, వైరా మున్సిపాలిటీ 6 వ వార్డు, ఎర్రుపాలెం మండలం గట్లగౌరారం, అయ్యవారిగూడెం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 2వ డివిజన్, పాండురంగాపురం, 14వ డివిజన్ కొత్తగూడెం, గొల్లగూడెం, మధురానగర్, 15 వ డివిజన్ అల్లిపురం, రుద్రంకోట, పుట్టకోట, 16వ డివిజన్ ధంసలాపురం, అగ్రహారం, కొత్తూరు, మధ్యాహ్నం 2వ డివిజన్ పాండురంగాపురం, 14వ డివిజన్ కొత్తగూడెం, గొల్లగూడెం, మధురానగర్, 15 వ డివిజన్ అల్లిపురం, రుద్రంకోట, పుట్టకోట, 16 వ డివిజన్ ధంసలాపురం న్యూకాలని, అగ్రహారం, కొత్తూరుప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## ఆరుగ్యారంటీల అమలకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి



**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, (సూర్య బ్యూరో)ఆరు గ్యారంటీల అమలుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని ఒకటవ డివిజన్ టీఎన్జీవోస్ కాలనీ, రాపర్తినగర్ నగర్ లోని ఎస్సి స్టడీ సర్కిల్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలన్నారు.

ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం 8 గంIIల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2 గంIIల నుండి సాయంత్రం 6 గంIIల వరకు ప్రజాపాలన సభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో డిఇ రామారావు, నగరపాలక సంస్థ ఏఇ సతీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయం

**-వైరా ఎమ్మెల్యే మాలోత్ మాలోత్ రాందాస్ నాయక్**

వైరాసూర్యమేజర్ న్యూస్ః-వైరా మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మున్సిపల్ చైర్మన్ జైపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని కోరారు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు రాజకీయాలకతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన కార్యక్రమంలో పట్టణ ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని కోరారు నిరంతరం ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు వైరా మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జయపాల్ వైస్ చైర్మన్ సీతారాములు ఇన్చార్జి కమిషనర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్టియు క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాసు నాయక్




వైరాసూర్యమేజర్ న్యూస్ఃపి ఆర్ టి యు వైరా మండల శాఖ గత సంవత్సరం చేసిన కార్యక్రమాలతో రూపొందించినటువంటి నూతన సంవత్సర క్యాలెండర్ను ఈరోజు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ ఆవిష్కరించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి సమాజంలో చాలా పవిత్రమైనదని తెలిపారు . ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్ మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పొదిలి హరినాథ్, పి ఆర్ టి యు వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, డి సత్యనారాయణ, కోరాకుల సైదయ్య దయాకర్ ఐజాక్ రామచంద్రయ్య పుల్లారావు సుజాత అహల్య కళావతి తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు

**మధిర: సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మధిర హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ కోటా రాంబాబు శుక్రవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు మొదటిగా ఎర్రుపాలెం మండలం మీనవోలు గలో ఎస్సై సాయి బాబు కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో వెంకటేశ్వరరావు ఇంటి వద్ద దేవుని కార్యక్రమం కొరకు ఏర్పాటు చేసిన ప్రేమ విందుకి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# 6 గ్యారంటీల అమలకు ముందడుగు

**–తెలంగాణలో ప్రజా పాలన ప్రారంభం**

**– అట్టడుగు పేద ప్రజలకు పథకాలు అందించడమే ధ్యేయం**

**– సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగామయి దయానంద్**







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

అట్టడుగున ఉన్న నిరుపేదలకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సత్తుపల్లి శాసన సభ్యులు మట్ట రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం పాత కుప్పెనగుంట్ల గ్రామంలో ఆరు గ్యారెంటీ ల అమలకు దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే రాగమయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీల అమలకు ముందు అడుగులు వేయడం జరిగిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పరిపాలన మొదలైందని అన్నారు. అధికారుల వద్దకు ప్రజలు తిరగకుండా ప్రజ వద్దకే అధికారులు వచ్చి పథకాలు అందించడమే ప్రజా పాలన అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. అభయహస్తం రూ.5 లక్షలు నుండి రూ.10 లక్షలు కు పెంచి పేదలకు వైద్యాన్ని సులభతరం చేయడమే కాకుండా మోకాళ్ళ ఆపరేషన్ కూడా ఆరోగ్యశ్రీలో చేర్చడం జరిగిందని తెలిపారు. మొట్టమొదటిసారిగా ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఎమ్మెల్యే రాగమయి స్మరించి కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు అందుతాయని 6 గ్యారంటీల అమలకు ఒకే దరఖాస్తు ఫారంలో ఆరు గ్యారెంటీల పొందు పరచడం జరిగిందని తెలిపారు. ఆరు గ్యారెంటీల దరఖాస్తులు నింపేందుకు లబ్ధిదారులకు అనుమానాలు ఉంటే సంబంధిత అధికారులు నివృత్తి చేయడానికి అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎమ్మెల్యేగా మొదటిసారిగా మంచి పని కోసం పాత కుప్పెనగుంట్ల గ్రామం రావడం ఆనందంగా ఉందని అన్నారు. దరఖాస్తులు అందించేందుకు ఆందోళన చెందవలసిన పనిలేదని ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పథకాల అమలకు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు,ఎసిపి రామానుజం, ఎంపీడీవో డి. శ్రీనివాసరావు, చీకటి రామారావు, కొప్పుల వెంకటేశ్వరావు, సర్పంచ్ మామిడి మైసయ్య, పొట్లపల్లి వెంకటేశ్వం రావు, గూడూరు మాధవరెడ్డి, శీలం వెంకటేష్ రెడ్డి,గద్దె శ్రీను, వంగ దామోదర్ రావు, అవులూరి రామకృష్ణారెడ్డి, వంగ విజయ కుమారి,కర్రీ సదా, ఎలమంచిలి రమేష్, మేకతోట్టి కాంతయ్య, కర్రి కమలాకర్, గోగినేని రమేష్, గోదా చెన్నారావు, మల్లెల రాజా, రాజబోయిన కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# ధరఖాస్తు ఒక్కటి,పథకాలు 6

**– అర్హులైన అందిరికి అందిస్తాం, – పేదల పెన్నిదిగా నిలబడతాం**

**– ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిదయానంద్**








**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఒక్క దరఖాస్తు తోనే, ప్రభుత్వం అందిస్తున్న ఆరు పథకాలు అందు తాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించి పేదల పెన్నిధిలుగా నిలబడతామన్నారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్. శుక్రవారం పట్టణంలోని 3,4,12,14 వార్డులలో నిర్వహించిన ప్రజా పాలన సభలకు ముఖ్య అతిథిగా ఎం.ఎల్.ఏ రాగమయి హాజరయ్యారు. ప్రజల నుండి వచ్చిన దరఖా స్తులను పరిశీలించి, పలు సలహాలు, సూచనలు చేస్తూ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో భాగంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ పథకాలు అమలు పరిచే ప్రక్రియ చేపట్టినందుకు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రజా పరిపాలన కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణలో ఎటువంటి పక్ష పాతం లేకుండా చూడాలని, ప్రజలకు దరఖాస్తు లు పూర్తి చేసే ప్రక్రియ తెలియజేసి, వారితో సౌమ్యంగా మెలగాలని అధికారులకు సూచించారు. అర్హులు గల ప్రజలందరికి పథకాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ,వార్డు కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, దూదిపాళ్ళ రాంబాబు, నాగుల్ మీరా, గ్రాండ్ మౌలాలి, పద్మ జ్యోతి రవీందర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ గాదే చెన్నారావు,మున్సిపల్ కమీషనర్ సుజాత , స్పెషల్ ఆఫీసర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సెక్రటేరియట్‌లో తన శాఖలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం



**ఖమ్మం సూర్య బ్యూరో**

**1) హ్యాండ్లూమ్ పై రివ్యూ...**టెక్స్‌టైల్స్ కోసం ఉన్న కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.కేంద్ర నిధులను వాడుకోవాలి.ఆదాయం పెంచుకునేలా కార్పొరేషన్లను బలోపేతం చేయాలి. సంప్రదాయ బద్దంగా ఉన్న మన ప్రాచీన కళా వస్త్ర నైపుణ్యాలను ప్రోత్సహించాలి.గోల్కొండ షోరూం ల అభివృద్ధికి కృషి చెయ్యాలి

**2) మార్కెటింగ్ శాఖ పై...**కోహెడ మార్కెట్ ను అత్యాధునిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేయాలి.దేశంలోనే బెస్ట్ మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దాలి.ప్రస్తుతం ఉన్న నిధులతో మొదటి దశలో మార్కెట్ లో కావాల్సిన వసతులు ఏర్పర్చుకోవాలి.మార్కెట్లలో సోలార్ ఎనర్జి ప్యానల్స్ ఏర్పాటు చేయాలి. మార్కెట్ లోని వ్యర్థ పదార్థాలను కూడా సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలి.శుభ్రత తో పాటు అన్ని సౌకర్యాలు మార్కెట్లలో ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాలు.సహకార శాఖ పై కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.

## గోగినేని కుటుంబాన్ని పరామర్శిన ఎమ్మెల్యే మట్ట



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..**

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పెనుపల్లి మండలం వియం బంజర్ పర్యటించారు. వియ్యం బంజర గ్రామ కాంగ్రెస్ నాయకులు గోగినేని రమేష్ సతీమణి పద్మావతి తండ్రి గుడిపూడి కోదండ రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ గోగినేని రమేష్ పద్మావతి దంపతులను కలిసి పరామర్శించారు. గోగినేని రమేష్ మామ మృతి చెందడం పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, వంగ దామోదర్ రావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, వంగ విజయ కుమారి, మేకతోట్టి కాంతయ్య, బుక్య రాజబాబు, చలమాల రాజకుమార్, గద్దె శ్రీను, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి రైల్వే స్టేషన్ కన్సల్‌టేటీవ్ సభ్యులు నియామకం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 29) రైల్వే సేవల విస్తృతపర్చటం, వినియోగ దారులకు రైల్వే శాఖ మధ్య అనుసంధాన కర్తలు వ్యవహరించటానికి ప్రతి రైల్వేస్టేషన్‌కు దక్షిణమధ్య రైల్లే స్టేషన్ కన్సల్‌టేటీవ్ కమిటీలను ఏర్పాటు చేస్తుంది.ఈ కమిటీలో సభ్యులగా స్థానిక మండలానికి చెందిన వారిని నియమిస్తుంది.కారేపల్లి రైల్వే జంక్షన్‌కు సంబంధించి స్టేషన్ కన్సల్‌టేటీవ్ కమిటీ సభ్యులుగా సింగరేణికి చెందిన తురక నారాయణ,మాధారంకు చెందిన తాళ్లూరి రాంబాబులను నియమితుల్కైనారు. చీమలపాడు రైల్వే స్టేషన్‌కు సంబంధించి కమిటీ సభ్యులుగా మేకల మల్లేష్ నియమితుల్కైనారు.వీరికి దక్షిణమధ్య రైల్వే సికింద్రబాద్ డివిజన్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఐఎస్ఆర్ మూర్తి నుండి ఉత్తర్వులు అందుకున్నారు.

# ఐ.ఎన్.టి.యూ.సిలో చేరిన మిషన్ భగీరథ కార్మికులు

## - కండువా కప్పి స్వాగతించిన డా.మట్టా రాగమయిదయానంద్





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

గత కొన్ని ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ కార్మికులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ.ఎన్.టి.యూ.సి లో చేరారు. తమ బతుకులు బాగుపడాలని, తమ విధులకు ఆటంకం కలగకుండా ,ప్రజలకు శుద్ధమైన నీటిని అందించాలనే సంకల్పంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఐ.ఎన్.టి.యూ.సి యూనియన్ లో చేరుతున్నట్లు వారు తెలిపారు. మిషన్ భగీరథ కార్మికులకు ఎం.ఎల్.ఎ డాక్టర్ మట్టా రాఘమయిదయానంద్ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యూ.సి రాష్ట్ర కార్యదర్శి నరుకుళ్ళ అప్పారావు, కల్లూరు మండలం నాయకులు ప్రభాకర్ చౌదరి, పాప బత్తిని నగేష్, తురాబలీ, సత్తుపల్లి సబ్ డివిజన్ మిషన్ భగీరథ కార్మికులు జంగం నరసింహారావు, మేకల తిరుపతి రావు, బొల్లు సోమయ్య, షేక్ షబ్బీర్ అలీ, మేడు బాలాజీ, ఉబ్బన ప్రభాకర్ తదితరులున్నారు.

# సింగరేణి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా తాజుద్దీన్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 29) మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎస్కె.తాజుద్దీన్ నియమితు లయ్యారు. తాజుద్దీన్‌ను నియమిస్తున్నట్లు జిల్లా కమిటీ నుండి వచ్చిన నియకపు పత్రాలను కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల లు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్కె.తాజుద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను గుర్తించి సింగరేణి మండల మైనార్టీ సెల్ కు అధ్యక్షులుగా నియమించటం ఎంతో సంతోషదాయకమన్నారు. రానున్న పార్లమెంటు,స్ధానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధుల విజయం కోసం కఋషి చేస్తానని,ప్రభుత్వం పథకాలను అర్హులకు అందేలా చేసి ప్రభుత్వ ప్రతిష్టను పెంపొదిస్తానన్నారు. తాజుద్దీన్ నియామకం పట్ల ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), కారేపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు,ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గోపాల్ నాయక్,ఓం ప్రకాష్ బుబ్, గుగులోత్ భీముడు హర్షం వ్యక్తం చేశారు.

# గాంధీజీ వారసులు ఆర్యవైశ్యులుమీకు అండగా ఉంటా

## -ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసంత్యాగాలతో రాష్ట్రం సాధించిన ఆర్యవైశ్యులు గాంధీజీ వారసులని అదేవిధంగా స్వాతంత్ర పోరాటంలోమీరు చేసిన సేవలు అమోఘం అని అన్నారు ఆర్యవైశ్యులకు అండదండగా ఉంటానని వైరా పెద్దపీట వేస్తానని అన్నారు వైరా ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో అభినందన సభ కార్యక్రమ అనంతరం ఆయన మాట్లాడుతూ వైరా ఆర్యవైశ్యులు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తీసుకురటానికి ప్రధమ పాత్ర వహించిన ఆర్యవైశ్యులు రాబోయే కాలంలో మీ సేవలను మరిచిపోనని మీకు అన్ని విధాల అండదండగా ఉంటానని రాందాస్ నాయక్ అన్నారు నాకు అన్ని విషయాలు తెలుసు అని ఇక్కడ ఎవరి మన్ననలు పొందుతారు వారికి అవకాశాలు ఇస్తానని వారందరికీ ఒకే అవకాశం కల్పిస్తానని అన్నారు రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల్లో కూడా ఆర్యవైశ్యులు ఉండేవిధంగా కృషి చేస్తానని జిల్లా మంత్రుల సహాయ సహకారాలతో తగిన సేవలను అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు మీ వల్లనే రాష్ట్రంలో అధికారులకు వచ్చిందని వైరాలో మీ సహాయ సహకారాలతో అన్ని విధాల సేవలందిస్తానని తెలిపారు ఆర్యవైశ్య సంఘ నాయకులు వ్యాపార పరంగా రాజకీయంగా ఎదగాలని ఆర్యవైశ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు అనంతరం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బొ ర్ర రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ శీలం నర్సిరెడ్డి కొప్పురవు రి వెంకటకృష్ణ కట్ల రంగారావు కట్ల సంతోష్ నాగరాజు మిట్టపల్లి రాఘవరావు మిట్టపల్లి శ్రీనివాసరావు పెనుగొండ ఉపేందర్ రావ్ మిట్టపల్లి కృష్ణవేణి శివ మిట్టపల్లి రమణ నాళ్ళ నాగమల్లేశ్వరి నాళ్ల నాగేశ్వరావు కొణతం రాజారావు మురిసెట్టి జనార్దన్ రాయల జగదీష్ రాయల కృష్ణారావు కొప్పురావూరి శబరి నాథ్ రాయల నారాయణరావు దొడ్డ వరప్రసాద్ కొదుమూరి భాగ్యలక్ష్మి కొదుమూరు రవి లగడపాటి ప్రసాద్ మిట్టపల్లి మహాలక్ష్మి బొగ్గవరపు సునీత దోసపాటి దుర్గ దోసపాటి అరుణ దారా స్వాతి పుష్ప ఇమ్మడిశెట్టి పుష్ప.

# బస్సు కోసం విద్యార్థుల ఆందోళన



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:)**

మండల పరిధిలోని రాయమాదారం గ్రామస్తులు, విద్యార్థులు బస్సు కోసం శుక్రవారం ఆందోళన చేశారు. సాయంత్రం పూట గ్రామానికి వచ్చే బస్సు గత పది రోజుల నుంచి రాకపోవడం వల్ల కళాశాలకు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకు వెళుతున్నప్పటికీ స్పందించకపోవడంతో గ్రామస్తులు, విద్యార్థులు అసంతృప్తి ఆగ్రహంతోఉదయం పూట గ్రామానికి వచ్చిన బస్సులు నిలిపివేసి ఆందోళన చేశారు. ఈ విషయం సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లటంతో స్పందించిన అధికారులు బస్సులు పునరుద్ధి రిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్తి లక్ష్మీనారాయణ, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించినట్రైని కలెక్టర్



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :)**

మండలంలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ట్రైని కలెక్టర్ మయాంక్ సింగ్ పరిశీలించారు. అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం జన్నారం, ఎస్టీ కాలనీ, బి ఎన్ తండా,పీకే బంజార,మూల పోచారం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ట్రైని కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పలు సూచనలు చేశారు. ఈ సభలకు ప్రజల నుంచి స్పందన లభిస్తుంది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ,ప్రత్యేక అధికారి సంజన కుమార్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు సమర్పించిన దరఖాస్తులను భద్రపరచాలి

## - జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

ప్రజాపాలన సభలలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పకడ్బందీగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ వైరా ఎంపిడివో కార్యాలయ ఆకస్మిక తనిఖీ చేసి, ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభం రోజు గురువారం, రెండో రోజు శుక్రవారం మండలానికి సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చింది, రిజిస్టర్లతో సహా భద్రపరచిన వివరాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో కార్యాలయ సూపరింటెండెంట్ తో దరఖాస్తులు, నమోదు రిజిస్టర్ తో సహా టీమ్ లీడర్ ద్వారానే తీసుకోవాలని, తీసుకున్న దరఖాస్తులను, నమోదు రిజిస్టర్ తో సరిచూసుకొని, రశీదు ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ పరిశీలన అనంతరం ఎంపిడివో కార్యాలయం చుట్టూ ఇండ్లు కట్టుకొని, నివాసం ఉంటున్న మహిళలు కలెక్టర్ ను కలిసి తాము ఎంతో కాలం నుండి నివాసం ఉంటున్నట్లు, తమకు పట్టాలు రానట్లు, ఇప్పించగలందులకు కోరగా, కలెక్టర్ పరిశీలించి, తగుచర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, విద్యుత్ తీగలు బిగించలేదని, కలెక్టర్ కు తెలుపగా, విద్యుత్ ఎడిఇ ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ తనిఖీ సంద'ర్భంగా



మండల ప్రత్యేక అధికారి, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, వైరా ఎంపిడివో కరుణాకర్ రెడ్డి, ఎంపిడివో కార్యాలయ సూపరింటెండెంట్ రవికుమార్, అధికారులు ఉన్నారు.

# పోరాడి ఓడిన బిఎంఎస్

**- కార్పోరేట్‌లో ద్వితీయస్థానంలో నిలిచిన వైనం**
**- బిఎంఎస్ పోరాటాలతోనే బరిలో**
**- కార్మికవర్గంతో ఉన్న సంబంధాలు మరింత పెరిగింది**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్థికబలం, క్యాడర్ బలం ఉన్న రెండు జాతీయ సంఘాలను ఢీ కొనడమే కాకుండా శయశక్తుల పోరాడి బిఎంఎస్ బరిలో నిలిచింది. బిఎంఎస్ జాతీయ కార్యదర్శి పి.మాధవనాయక్ తనకున్న మంచితనంతోనే కార్మికులతో ఉన్న సత్సంబంధాలతో 15 రోజుల పాటు కార్పోరేట్ ఏరియాలో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని మనోధైర్యంతో నిలిచి పోరాటం చేశారని కార్మికవర్గం వ్యాఖ్యనిస్తుంది. బొగ్గుగని కార్మికులకు 11వ వేతన ఒప్పంద సాధన కోసం జాతీయస్థాయిలో బిఎంఎస్ చొరవతో జాతీయ కార్మికసంఘాలతో కలుపుకొని జెబిసిసిఐ కమిటీని నియమించడంతో కార్మికవర్గంలో బిఎంఎస్‌కు కొంతమంచిపేరు దక్కిందని చెప్పవచ్చు. తొలిసారి రెండేళ్ళలోపే 11వ వేజ్‌బోర్డు ఒప్పందం చేయడంలో బిఎంఎస్ కీలకపాత్ర పోషించింది. దీనికారణంగా కార్పోరేట్ ఏరియాలో ఐఎన్‌టియుసికి 549 ఓట్లతో ప్రథమస్థానంలో నిలవగా 263 ఓట్లతో బిఎంఎస్ ద్వితీయస్థానంలో నిలిచింది. గుర్తింపు సంఘం హోదా పొందిన ఎఐటియుసికి 253 ఓట్లతో తృతీయస్థానంలో నిలిచింది. గత నెల వరకు




గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్‌కు కేవలం 33 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల పోరాటంలో బిఎంఎస్ తనకున్న కార్మికబలంతో ప్రచార కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తూనే ఇంటింటికి తిరిగి 3వ నెంబర్‌లో ఉన్న బిఎంఎస్ గుర్తు కాగడపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. సింగరేణికి ప్రధాన కార్యాలయంగా ఉన్న కార్పోరేట్ ఏరియాలో అత్యున్నత విద్యనభ్యసించి ఉద్యోగాల్లో కొనసాగుతున్న అధికారులు, ఉద్యోగులు, వైద్యులు, ఇతర సిబ్బంది కలిపి 1191 మంది ఓటర్లు ఉన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పొత్తులో కొత్తగూడెం నియోజకవర్గం నుండి సిపిఐ అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు పోటీచేసి గెలుపొందిన విషయం కూడా తెలిసిందే. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో సింగరేణియుల్లో కొంత మనోధైర్యం పెరిగినప్పటికి తమకున్న ఓటును ఐఎన్‌టియుసికి వేయాలా... లేక బిఎంఎస్‌కు వేయాలా... లేదా ఎఐటియుసికి వేయాలా అనే సందిగ్ధంలో కొట్టుమిట్టాడినప్పటికి తమకున్న ఆలోచన పరంగా బిఎంఎస్‌కు కూడా ఓట్లు వేసి ఆదరించారనే చెప్పవచ్చు. బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికవర్గం బిఎంఎస్ ద్వారా ఏర్పాటైన జెబిసిసిఐ కమిటీతో పాటు 19% ఎంజిబి, అలవెన్సుల్లో 25% పెరుగుదలతో కూడిన మెరుగైన ఒప్పందం సాధించడంలో బిఎంఎస్ కీలపాత్ర పోషించిందని భావించినందునే ఆ యూనియన్‌కు 2వ స్థానం దక్కింది. సిఎంపిఎఫ్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు చరిత్రలోనే తొలిసారిగా కోలిండియా, సింగరేణిలోని అన్ని ఏరియాల్లో ఆందోళనలు చేపట్టడంతో దన్‌బాద్‌లోని ప్రధాన కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన చరిత్రను కూడా కార్మికవర్గం గుర్తించారనే చెప్పవచ్చు. డిహెచ్‌ఎఫ్‌ఎల్ కంపెనీలో పెట్టుబడికి సంబంధించిన రూ.727.27 కోట్లు లెక్కల్లో రైటాఫ్ చేయకుండా ఆపడమే కాకుండా కేంద్ర మంత్రిత్వశాఖ ద్వారా విచారణ కూడా నియమించిన విషయాన్ని కూడా కార్మికవర్గం గుర్తించడం వల్లనే కార్పోరేట్ ఏరియాలో బిఎంఎస్ ద్వితీయస్థానంలో నిలిచిందని ఆ యూనియన్ నాయకులతో పాటు కార్మికులు కూడా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా బరిగెల సాయిలు 5వ వర్ధంతి వేడుకలు

**- సింగరేణి కార్మిక ఉద్యమ నేత, త్యాగశీలి, పోరు బిడ్డ బరిగెల.**
**- ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు.**

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** – మున్సిపాలిటి పరిధిలోని రామవరం పట్టణంలోని పోరాటాల గడ్డ పంజాబీగడ్డకు చెందిన కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ సిపిఐ, ఎఐటియుసి రాష్ట్ర నాయకుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ బరిగెల సాయిలు గతించి ఐదేళ్ళు గడిచిన వారి ఉద్యమ స్ఫూర్తి కార్యకర్తల్లో నిగూఢమై ఉన్నదని కమ్యూనిస్టు అనే వ్యక్తి మరణించిన చిరస్థాయిగా చిరంజీవిలా జీవించి ఉంటే వీరులకు మరణం ఉండదని మనిషిగా బ్రతకడం గొప్పకాదని అది కమ్యూనిస్టుగా బ్రతికిన వాడికి మాత్రమే ఆ ఉన్నతమైన స్థానం లభిస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బరిగెల యువజన నాయకుడిగా కమ్యూనిస్టు పార్టీ క్రియాశీల సభ్యుడిగా రాష్ట్ర స్థాయి కౌన్సిల్ సభ్యుడిగా కార్మిక వర్గానికి ఎనలేని కృషి చేసిన సాయిలు యూనియన్ కొమురయ్య, వంగా రాజేశ్వరరావు ఉద్యమ స్ఫూర్తితో పార్టీకి ప్రజా సంఘాలకు దళిత ఉద్యమాలకు పూతమిచ్చిన సాయిలు లేని లోటు కమ్యూనిస్టు పార్టీకి తీరని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేసిన నాడు మాత్రమే అతనికి నిజమైన నివాళులర్పించినట్లుగా అభిమానించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష మాట్లాడుతూ యువతరానికి కమ్యూనిస్టు భావాలతో ఆదర్శంగా నిలిచిన యోధులు బరిగెల సాయిలు అని వారి స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.





సిపిఐ , ఏఐటీయూసీ, దళిత సంఘాలు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు బందెల నరసయ్య, వంగ వెంకట్, గనిగల వీరస్వామి, వాసిరెడ్డి మురళి, బరిగెల సంపూర్ణ, కరీష రత్నకుమారి, పేయ్యాల రంగారావు, పాటి మోహన్రావు, ఎర్రబెల్లి శంకర్, దాట్ల శ్రావణ్, ఎస్.కె ఘాయుం, ఎస్.కె ఖయ్యూం,అశోక్ ,కుమార్ , దిలీప్,కత్తి రాజు, కుమ్మరి మధు,మర్రి గోపి, సందబోయిన శ్రీనివాస్, ఎండి.ముస్తఫా, బట్టు నరేష్, జగ్గారావు, చంద్రయ్య, సామర్ల సమ్మయ్య, కొయ్యడ వెంకన్న, కొత్తూరు, మాతంగి లింగయ్య, మాటెటి గోపాల్, కూరగాయల శ్రీను, రఘు, తాడి వెంకట్రావు, కే.మదనయ్య, ఐ.శంకర్, కొత్తూరు రవి, జనగం రాజయ్య, మద్దెల విజయలక్ష్మి ,భాగ్య, షాహిన్, బరిగెల సాయిలు, కుటుంబ సభ్యులు బరిగెల సంపూర్ణ, బరిగెల ప్రవీణ్, బరిగెల భూపేష్ ,పద్మలత ,శ్రీలత ,హరీష్ కుమార్ ,సాయి లోకేష్ కుమార్, సాయి వర్ధిని, ముంజ శశికాంత్, సూదనాల లక్ష్మీనర్సు, సుధనల ప్రణీత్, మన్నెంపెల్లి నిఖిల్,అన్ని ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించాలి

-దరఖాస్తుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి.
-వార్డ్ సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు పథకాలు ప్రతి పేదవారికి అందించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులకు సూచించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోనీ గాంధీనగర్ 5వార్డులో జరిగిన ప్రజాపాలన వార్డ్ సభకు అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. 6 రోజులపాటు జరిగే గ్రామ, వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన పథకాన్ని దరఖాస్తు రూపంలో అధికారులకు అందించాలని కోరారు. అభయ హస్తం దరఖాస్తుల కొరత లేకుండా అధికారులు చర్యను చేపట్టాలని, ప్రతి ఇంటికి దరఖాస్తు చేరేవిదంగా తగిన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ డిఈ, ఏఈ, సానిటరీ ఇన్స్పెక్టర్, సీపీఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఎస్కే.పాషా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

–డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ఎన్నికల వాగ్ధానాల్లో భాగంగా ఆరు గ్యారంటీల అమలుకై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలలో ప్రజలు దరఖాస్తులు పెట్టి, సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని బసవతారక కాలనీలో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభను నిర్వహించారు. ప్రజల వద్ద నుండి కొత్వాలతో పాటు తహసీల్దార్ సీహెచ్.నాగరాజు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ఈ నెల 28 తేదీ నుండి జనవరి 6 తేదీ వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనను నిర్వహిస్తుందన్నారు. ప్రజల బాగోగులు చూడడానికై ముఖమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జర్పుల కాశమ్మ, ఇరిగేషన్ ఎ ఈ దేవదాస్ రాథోడ్, రురల్ అర్ ఐ బోడా హచ్య, వెలుగు సీసీ పద్మావతి, పంచాయతీ సెక్రటరీ రాంబాబు, వ్యవసాయ శాఖా ఏఈ ఓ సత్యం, అంగన్వాడీ సూపర్ వైజర్ అనసూర్య, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్, గంధం నర్సింహారావు, ధర్మసోత్ ఉపేందర్, వుండేటి శాంతివర్ధన్, దారా చిరంజీవి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర బృందం



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) -మండలంలో మోరంపల్లిబంజర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగినేనిప్రోలు సబ్ సెంటర్ ను శుక్రవారం వికిషిత్ భారత సంకల్పయాత్ర రాష్ట్ర బృందం సందర్శించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలు, వైద్యసేవలు, ప్రధానంగా టీబీ వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, బీపీ, షుగర్ పేషెంట్లకు అందిస్తున్న సేవలు, రక్తహీనత, వైద్యసేవలు అందుతున్న సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్ సెంటర్లలో రికార్డులను పరిశీలించి హెచ్ డబ్ల్యూసీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు నిఖిల్ అగర్వాల్, కమిల్, జేవీ.శ్రీనివాసరావు, జిల్లా పీవో ఎన్సీడీ మధువరన్, పీవోఎంసీహెచ్ చైతన్య, డీపీవో ఎం.దుర్గ, దుర్గ, పీహెచ్సీ వైద్యురాలు లక్ష్మిసాహితీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలోని బిల్లుడు తండా గ్రామపంచాయతీలో జరిగిన ప్రజా గ్రామసభలో ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య ప్రభుత్వ ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ఎన్నికల్లో హామీ ఇచ్చిందని , ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వము ప్రజా గ్రామ సభలు ఏర్పాటు చేసి అన్నింటినీ ఒకే దరఖాస్తులు పూర్తిచేసే విధంగా ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా ఏర్పాటు చేసిందని అన్నారు. రేషన్ కార్డు తదితర కార్యక్రమాలు నిత్యము కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు, స్థానిక సర్పంచ్ గిలక, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభ ఆకస్మిక తనిఖీ

తెగులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంముత్యాలం పాడు క్రాస్ రోడ్ వద్ద జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి, ఏర్పాట్లు పరిశీలించిన అదనపు కలెక్టర్ డా రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు .రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి ప్రజాపాలన దరఖాస్తు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. దరఖాస్తు నింపుటలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే హెల్ప్ డెస్క్ లో కానీ మహిళా సంఘాలు, అంగన్వాడి సిబ్బంది సేవలను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ వేణి, సీడీపీఓ తారా తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ సభను జయప్రదం చేయండి



ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య గుండాల, సూర్య (మేజర్ న్యూస్) మూడు విప్లవ పార్టీల ఐక్యత సందర్భంగా మార్చి మూడవ తారీకున ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా పార్టీ ఈ దేశంలో సమ సమాజం, నూతన ప్రజాస్వామిక సోషలిస్టు రాజ్యం కావాలనే ఆశయంతో పనిచేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఎన్నో పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ(ఎంఎల్) ప్రజా పంథా కు ఉందన్నారు. ఈ పోరాటాల కొనసాగింపులో ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను విప్లవోద్యమం కోసం అర్పించారన్నారు. భారత విప్లవోద్యమ నిర్మాణం కోసం, దేశంలో ఒకే బలమైన కమ్యూనిస్టు పార్టీ ఏర్పడాలనే లక్ష్యంతో పి.సి.సి. సిపిఐ( ఎంఎల్), సిపిఐ( ఎంఎల్) రివల్యూషనరీ ఇన్సియేటివ్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా పార్టీలు ఒకే అవగాహన ఏర్పరచుకొని ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయని అన్నారు. మూడు విప్లవ పార్టీలు 17 రాష్ట్రాలలో నిర్మాణాత్మకంగా పనిచేస్తున్నాయని అన్నారు. 2024 మార్చి3న ఖమ్మం నగరంలో వేలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని వారన్నారు. మార్చి 4, 5 తేదీలలో మహాసభలు 300 మంది ప్రతినిధులతో యూనిటీ కాన్ఫరెన్స్ నూ జరుపుతామని అన్నారు. వర్తమాన భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నదని, సరైన ప్రజాపంథా రూపుదిద్దుకోవడానికి ప్రయాస పడుతున్నదని, మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేకపోయిందని, అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారి విధానం విసిరే సవాళ్ళను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కృషి కొనసాగింపే మూడు విప్లవ పార్టీల ఐక్యత క్రమమని అన్నారు. మూడు పార్టీల కలయిక, ఐక్యత సభలకు ప్రజలు, కార్మికులు, కర్షకులు, వ్యాపార వర్గాలు తమ వంతు ఆర్థిక , హార్దిక సహకారాన్ని అందిస్తూ సభల విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు ఆర్ఎస్సి బోస్, బుర్ర వెంకన్న, వాంకుడోత్ అజయ్, పార్టీ డివిజన్ నాయకులు బోర్ర వెంకన్న, పార్టీ మండల నాయకులు ఈసం సింగన్న, తెల్లం రాజు, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, కోడూరు జగన్, తదితరులు పాల్గొన్నారు.

## శరణు ఘోషతో శబరిమలైకి పయనమైన అయ్యప్ప స్వాములు



గుండాల, సూర్య (మేజర్న్యూస్) - అయ్యప్ప మాలవేసి 41 రోజు పాటు దీక్షగావించి ఇరుముడి కట్టుకొని శరణు ఘోషతో శుక్రవారం స్వాములు శబరిమలైకి పయనమయ్యారు. మండల కేంద్రంలోని రామాలయంలో మణికంఠ సేవా సంఘం ఆధ్వర్యంలో నటరాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప లకు ఇరుముడి కట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో నగర సంకీర్తన చేసి శబరిమలై పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రవి, నాగరాజు, సురేష్, టి.సురేష్, శ్రీను, ఉపేందర్, యాకయ్య, యాకరాజు, శ్యామ్, నరేష్, నవీన్, సుజిత్, పిల్లి కృష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులపాడు తండాలో ప్రజా పాలన కార్యక్రమం



పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) - మండలపరిధిలోని ఇళ్ళందులపాడు తండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెండవ రోజు ప్రజా పాలన కార్యక్రమంలో సర్పంచ్ బుక్యా రమేష్, అధ్యక్షతన సీఎం సందేశం చదివి వినిపించి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ సిడిపిఓ కనకదుర్గ, ఇరిగేషన్ ఎఏ యశస్విని, ఐసిడిఎస్ సూపర్ వైసర్స్ వసంత, రాణి, రత్నకుమారి, కార్యదర్శి విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ సునీత, విద్యుత్ డిపార్ట్మెంట్ భాస్కరాచారి, శ్రీను, పంచాయితి సిబ్బందిహాజరు అయ్యి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.

## ఎల్ఐసి స్కాలర్‌షిప్ లను సద్వినియోగం చేసుకోండి

### - మైనారిటీ జిల్లా అద్యక్షులు యాకూబ్ పాషా



**కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్)** - ఎల్ఐసి గోల్డెన్ జూబిలి పౌండేషన్ వారు 2022-2023 విద్యా సంవత్సారానికి గాను అందిస్తున్న స్కాలర్‌షిప్‌లను సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అద్యక్షుడు ఎండీ.యాకూబ్‌పాషా శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మెడిసిన్, ఇంజనీరింగ్, డిప్లొమా, ఐటిఐ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇంటర్ మీడియట్ లో 60శాతం మార్కులు పొంది కుటుంబ సంవత్సర ఆదాయం రూ.2.50 లక్షల లోపు కలిగినవారు ఈ స్కాలర్‌షిప్‌లు పొందుటకు అర్హులని ఆసక్తి కల విద్యార్థిని, విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవటానికి https://licindia.in అనే వెబ్ సైట్ నందు సందర్శించాలని సూచించారు.

## నూతన డైరీలు పంపిణి చేసిన ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ మెంబర్

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలులో శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, బార్ కౌన్సిల్ అఫ్ ఇండియా మెంబర్, మాజీ అసిస్టెంట్ సోలిసిటర్ పత్తి విష్ణువర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులకు 2024 నూతన డైరీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, లైబ్రరీ సెక్రటరీ వై.వై.నాయుడు, క్రీడాలా కార్యదర్శి పిట్టల రామారావు , కోశాదికారి సంతోష్‌సాహు, పి.పి.పి. రాదాకృష్ణమూర్తి, అదనపు పి. పిలు రావి విజయకుమార్, వెలగల నాగిరెడ్డి,సీనియర్ న్యాయవాదులు వట్టికోండ సురేష్ బాబు, బి. రామచంద్రయ్య, రేపాక వెంకటరత్నం, నిమ్మల సోమిరెడ్డి, వై.ఐ.వి.రామారవు, ఊటుకూరు పురుషోత్తంరావు, అనుబ్రోలు రామారావు, సూరసాని విజయభాస్కర్‌రెడ్డి, మమనోరమ, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయండి



**ఇల్లందు ఎమ్మెల్యేకు పిఆర్‌టియు శాఖ సన్మానం.**

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలం లోని ఎమ్మెల్యే స్వగృహం కోయగూడెం లో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు డి. వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇల్లందు శాసనసభ్యులు కోరం. కనకయ్య శాలువాతో ఘనంగా సన్మానించినట్లు శుక్రవారం తెలిపారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశామన్నారు. ప్రతి నెల 1వ తేదీన జీతాలు, సిపిఎస్ రద్దు,317 జీవో సమస్య, పి ఆర్ సి పెండింగ్ లో ఉన్న 3 డి ఎ ల మంజూరు ,సింగరేణి, ఎయిడెడ్, ఐ టి డి ఏ విభాగాల్లో పనిచేస్తున్న రెగ్యులర్ , కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న అన్ని రకాల పెండింగ్ బిల్లుల విడుదల వంటి ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారమయ్యే విధంగా తన వంతు కృషి తప్పకుండా చేస్తానని ఎమ్మెల్యే ఉపాధ్యాయులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్. రవి , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు,జహంగీర్ షరీఫ్ , నర్సయ్య , టేకులపల్లి మండల అధ్యక్షులు మోతిలాల్ ,జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్ ,రాష్ట్ర కార్యదర్శివిజయనిర్మల , జగన్ , జిల్లా కార్యదర్శి,. ప్రసాద్ , సమ్మయ్య , రాజేష్ ఖన్నా ,. రమేశ్ బాబు , వీరన్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ ముప్పు నుంచి సింగరేణిని రక్షించుకుంటాం

**– ఎన్నికల హామీల అమలు చేసేందుకు కృషి చేద్దాం**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్ పాషా**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రైవేటీకరణ ముప్పు నుంచి సింగరేణి సంస్థను పరిరక్షించుకునేందుకు కృషి చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్‌పాషా అన్నారు. కొత్తగూడెం ఏరియాలోని జికె ఉపరితలగనిలో శుక్రవారం జరిగిన పిట్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. పోరాట చరిత్ర గల ఐటీయూసీకి సింగరేణి పరిరక్షణ భాద్యతలను కార్మికులు అప్పగించారని, ఈ భాద్యతను భాద్యతగా నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లు కార్మికులు ఎన్నో కష్టాలు అనుభవించారని, గత గుర్తింపు సంఘం కార్మికుల కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకోసం, ప్రభుత్వ ఖజానా నింపేందుకే పనిచేసిందని ఆరోపించారు. మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థను భ్రష్టు పట్టించారని, అందుకు భిన్నంగా ఏఐటీయూసీ కార్మికుల ప్రయోజనాలకోసం అనునిత్యం పనిచేస్తుందని స్పష్టం చేశారు. కార్మిక చట్టాల అమలుకోసం, బొగ్గుగనుల ప్రైవేటీకరణ, వేలంపాటకు వ్యతిరేకంగా కార్మికోద్యమాలు నిర్మిస్తామన్నారు. కార్మికులకు ఏ ఆపద వచ్చినా ఏఐటీయూసీ కార్యాల తలుపుతట్టితే తీర్చేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. సమావేశంలో వట్టికొండ మల్లికార్జున్ రావు, గానగళ్ల వీరాస్వామి, కత్తెర రాములు, సందెబోయిన శ్రీనివాస్, తిరుపతి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ ఎన్నిక



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్ ) –తెలంగాణ ఉద్యమకారుల పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ పోడియం నరేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించి మండల కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.మండల అధ్యక్షుడిగా భాగి వెంకట్రావు ఉపాధ్యక్షుడిగా మర్రి సాంభారెడ్డి కార్యదర్శిగా అనిల్ సహాయ కార్యదర్శిగా ఎస్బి కరీం ప్రచార కార్యదర్శిగా దాసరి సాంబ గౌరవాధ్యక్షులుగా తోడేటి సత్యనారాయణ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారే క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన అశ్వరావుపేటలో జరిగిన క్యాంప్ కార్యాలయ ప్రారంభోత్సవానికి మండలం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్రా వసంతరావు, రావు గంగాధర్ రావు, ఎల్లిన రాఘవరావు, యువ నాయకులు చామర్తి గోపాలకృష్ణ శాస్త్రి (గోపి శాస్త్రి ) చిన్నంశెట్టి యుగంధర్, ఎర్రగొర్ల రాధాకృష్ణ, ఎల్లిన మురళి, తదితరులు పాల్గొన్నారు



# చింతిర్యాల రహదారి సమస్యపై వినతిపత్రం అందజేసిన ఎంపీపీ.



అశ్వాపురం. సూర్య (మేజర్ న్యూస్ ) –మండలం సంద్రలబోడు పంచాయితీలో రెండవరోజు జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కాగా చింతిర్యాల రహదారి మరమ్మత్తు గురంచి ఎంపీపీ లిముత్తినేని సుజాత అధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై ఎంపీపీ మాట్లాడుతూ చింతిర్యాల %శ% రోడ్ నుండి చింతిర్యాల గ్రామం వరకు గల 5 కిలోమీటర్లు రహదారి గత గోదావరి వరదల కారణంగా,ఇసుక ర్యాంపు కారణంగా పూర్తిగా దెబ్బతినడం వలన చింతిర్యాల,కట్టంవారిగూడెం,మంగలిచెలక,చింతిర్యాల కాలని,సంద్రలబోడు పంచాయితీ నుండి అశ్వాపురం మండల కేంద్రానికి వచ్చే వాహనదారులు,కాలినడకన వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఈ రోడ్డు విషయమై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి త్వరగా ఈ రోడ్డు సమస్య ను పరిష్కరించాలని ఎమెల్యే ని కోరారు. ఈ కార్యక్రమం లో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ శరీఫుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యక్కటి సత్యనారాయణ రెడ్డి, పుల్లారెడ్డి, తెల్లం వీరభద్రం,వలబోజు మురళీకృష్ణ,సంతపురి సతీష్ కుమార్,సవలం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పేటలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఓపెనింగ్ చేసిన శాసనసభ్యులు జారే ఆదినారాయణ

చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్ ) –భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఉదయం 10:15 నిమిషాలకి పూజ కార్యక్రమాలు చేసి ఓపెనింగ్ చేయటం జరిగింది ఈ కార్యక్రమానికి చంద్రుగొండ మండలం నుండి కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు దారం గోవిందు రెడ్డి, మాలోత్ భోజ్య నాయక్, ఉప్పతల ఏడుకొండలు, గాదె శివప్రసాద్, చెవుల చంద్రరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మెల్యే గారికి అభినందనలు చెప్పారు అలాగే చంద్రుగొండ మండలం నుండి భారీగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి సురేష్, రాముడు, ఎక్స్ లక్ష్మణ్, మనోహర్, ఇమ్రాన్ బీలు వాసం రమేష్, సిహెచ్ రాంబాబు, కొమ్మినేని రామారావు, దాసరి రామారావు, యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.





# ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలి



## ఎంపీపీ బాధవత్ శాంతి

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల ఆమల్లో భాగంగా చుంచుపల్లి మండలంలోని ధన్బాద్ గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు ముఖ్య అతిథులుగా ఎంపీపీ భాధవత్ శాంతి, ఎండిఓ మంగమ్మ, స్పెషల్ ఆఫీసర్ సులోచన, టూ టౌన్ ఎస్.హెచ్.ఓ రమేష్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చక్కటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని వారి యొక్క వివరాలను దరఖాస్తులు నమోదు చేసి అధికారులకు అందజేయాలని కోరారు. లబ్ధిదారుల కొరకు 5 కౌంటర్లు, రెండు హెల్ప్ డెస్కులు, మెడికల్ క్యాంప్, వాటర్, టెంటు, కుర్చీలు, ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా దారులకువచ్చే సందేహాలను హెల్ప్ డెస్క్ వారునివృత్తి చేయాలని అందుకు వారిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామకృష్ణ, సిసి ఎం నరసింహారావు, ఏఈ నాగేందర్, ధనరాద్ పంచాయతీ సర్పంచ్ రామ్ దాస్, ఉప సర్పంచ్ రవి, సెక్రటరీ ఉపేందర్, అంగన్వాడీ టీచర్లు, విఏవోస్, ఏఎన్ఎంలు ఆశా వర్కర్ లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సభలను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ మాధవి. తాసిల్దార్ ముజాహిద్..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు కోసం ప్రారంభించిన ప్రజా పాలన గ్రామసభలను డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మాధవి శుక్రవారం పరిశీలించారు మండల పరిధిలోని మారప్పగూడెంలో గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభను పరిశీలించి దరఖాస్తుల స్వీకరణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులకు సూచించారు ఈ క్రమంలోనే దరఖాస్తుల పూర్తి విషయంలో లోపాలుంటే అధికారులు సమన్వయం పాటించి దరఖాస్తుదారులకు సహకరించాలని అన్నారు మండలంలో జరుగుతున్న గ్రామసభల తీరుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ స్థానిక తహసిల్దార్ మహమ్మద్ ముజాహిద్ ను అభినందించారు ఈ దిశలోనే రాష్ట్రంలో కరోనా మహమ్మారి ఉద్రతిస్తున్న తరుణంలో ప్రజలందరూ జాగ్రత్తలు వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్వేత మండల గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్)–చుంచుపల్లి మండల శ్వేత మండలం గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ శ్వేత మండల మహిళా సమైక్య కార్యాలయంలో శుక్రవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపిఎం రామకృష్ణ పాల్గొన్నారు. మండలలకు సంబంధించిన సీసీలు పాల్గొని వివో ఎలా అందరికీ నూతన 2024వ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఏపిఎం రామకృష్ణ మాట్లాడుతూ ఉదయం మొదలుకొని రాత్రి వరకు తీరిక లేకుండా బ్యాంకు పనులలో ఆఫీస్ పనులు బిజీగా ఉంటూ అందరికీ సమాధానాలు చెపుతూ ప్రభుత్వ పథకాల పనులు లో పాలుపంచుకుంటూ ఎంతగానో శ్రమిస్తున్న వివొ యేలు సీసీలు ఈ 2023 కి గుడ్ బై చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం తెలియజేస్తూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని 2024వ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో కుటుంబాలలో శుభం కలగాలని ఆ భగవంతున్ని వేడుకొంటూ ప్రతి ఒక్క అధికారికి సీసీలకు గ్రామ దీపికలకు డ్వాక్రా మహిళలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీఎం. ఈ కార్యక్రమంలో సీసీలు నరసింగరావు భాగ్యలక్ష్మి సత్యవతి శ్రీ ని ది మేనేజర్ సంపత్ కుమార్ చుంచుపల్లి మండల వివోఏలు 32 మంది పాల్గొన్నారు.



## పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేనికి ఘన సన్మానం

– "ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్న సంఘం పిఆర్‌టియు

– ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..!"

– ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – పతి నెల 1వ తేదీన జీతాలు అందించాలని, నిలిచిపోయిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు తిరిగి నిర్వహించాలని జిల్లా పిఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు. ఈ శుక్రవారం స్థానిక విద్యానగర్ కాలనీలోని పిఆర్‌టియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి. వేంకటేశ్వరరావు(డివి) అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యేగా ఎన్నికైన కూనంనేని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేంకటేశ్వరరావు, భానోత్ రవిలు మాట్లాడుతూ... ప్రతి నెల 1వ తేదీన జీతాలు అందించాలని, నిలిచిపోయిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు తిరిగి నిర్వహించాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న డిప్యూటి డిఈఓ, ఎంఈఓ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీకి కృషి చేయాలని కోరారు. ఎన్‌సిఈఆర్‌టి నిబంధనలను సవరించి టెటు నుండి మినహాయింపు ఇవ్వాలని, జీవో–317 బాధితులకు న్యాయం చేయాలని, ఐటిడిఎ, సింగరేణి ఉపాధ్యాయుల, సిఆర్టీల సమస్యలను పరిష్కరించాలని, ఎయిడెడు ఉపాధ్యాయులు గతంలో కోల్పోయిన 10సం"ల సర్వీస్ కలిపేలా కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ధనిక రాష్ట్రంలో పేద అరుపులు వినపడటం బాధాకరమని, గొప్పలకు పోయి అప్పులతో రాష్ట్ర ఖజానాను దివాలా తీశారని, చివరికి ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని గత ప్రభుత్వాన్ని నిందిస్తూ... ఇటువంటి స్థితి నుండి ఉద్యోగులకు విముక్తి కలిగేలా, ప్రస్తుత ప్రభుత్వం 1వ తేదీన జీతాలు ఇచ్చే లాగా ప్రాతినిధ్యం చేస్తానని హామీ ఇస్తూ, సిపిఎసు రద్దు, జీవో–317 బాధితులకు న్యాయం చేయుట మరియు ఇతర అన్ని రకాల సమస్యల పరిష్కారానికై ఉపాధ్యాయుల పక్షాన అసెంబ్లీలో తన గళం వినిపించడం ద్వారా గత, ప్రస్తుత పాలకులకు కనువిప్పు కలిగిస్తానని తెలిపారు. అలాగే గత ఐదు దశాబ్దాలుగా పిఆర్‌టియు సంఘం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎంతో కృషి చేసిందని, ఉపాధ్యాయులకు ఎన్నో రకాల జీవోలు సాధించి పెట్టిందని కొనియాడుతూ, భవిష్యత్తులో మిగిలిన సమస్యలను కూడా పరస్పరం సహకరించుకుంటూ పరిష్కరించుకుందామని అలాగే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు పి.సాయిబాబా, సంజీవరావు, సాల్మన్ రాజ్, శ్రీధర్, జిల్లా బాధ్యులు జహంగీర్ షరీఫ్, పి.నరసయ్య, పి.దుర్గారాణి, మండల బాధ్యులు సంగమేశ్వరరావు, మోతిలాల్, కిషన్, కిరణ్ కుమార్, శ్రీకాంత్, రంజాన్ మియా, చంద్రశేఖర్, షఫీ, స్వామి, మోహన్, కళావతి, ప్రసాద్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణి

ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలకేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమంది ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లోని ఆవాస విద్యార్థులు 35 మందికి కమిటీ సభ్యులు శుక్రవారం దుప్పట్లు పంపిణిక చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు అధ్యక్షులు పద్దం బుజ్జి, కార్యదర్శి తాండ్ర ప్రభాకర్‌రావు, కోశాధికారి గాడి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు రాయల కేందారేశ్వరరావు, ప్రధానాచార్య జగన్, ఆచార్య బందం పాల్గొన్నారు.



## ప్రజాపాలన దరఖాస్తులకు ఆదాయ, కుల పత్రాలు అవసరంలేదు

– ఆధార్‌కార్డులో సవరణలు అవసరం లేదు

– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజాపాలన దరఖాస్తులకు ఆదాయం, కమ్యూనిటీ సర్టిఫికెట్లు జత పరచాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఆధార్ కార్డుల్లో ఆంధ్రప్రదేశ్ ఉన్నా మార్చడం, సవరణలు అవసరం లేదని, ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్, ఒక పాస్ ఫోటో పెడితే సరిపోతుందని ఆమె చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో ఆంధ్రప్రదేశ్, ఖమ్మం జిల్లా ఉంటే దరఖాస్తులు తీసుకోరని, ఆదాయం, కుల ధ్రువీకరణలు అడుగుతున్నారని వచ్చే పుకార్లను నమ్మొద్దని చెప్పారు. ఏదేని సలహాలు, సూచనలు. కొరకు ప్రజలు హెల్ప్ డెస్క్ లేదా రెవెన్యూ, ఎంపిడిఓ, ఎంపిఓ, గ్రామ కార్యదర్శి, అంగన్వాడీ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంగ సభ్యులను సంప్రదించాలని చెప్పారు. అసత్య ప్రచారాలు నమ్మొద్దని ఆమె స్పష్టం చేశారు. ఇతర వివరాలకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూము 08744–241950కు కార్యాలయ పని వేళల్లో ఫోన్ చేయాలని చెప్పారు. ప్రజాపాలన రెండవ రోజు 74 గ్రామ పంచాయతీల్లోను, మూడు మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి 34995 గృహాల లబ్ధిదారుల నుండి 44711 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తున్నదని చెప్పారు. ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని చెప్పారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన ప్రారంభమైన ప్రజాపాలన 481 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీలలో జరుగుతున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ ద్వారా అర్హులైన పేదప్రజలకు ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. రెండవ రోజు 74 గ్రామపంచాయతీలు, 3 మున్సిపాలిటీ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించామని, 34995 కుటుంబాల నుండి 44711 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు బాధ్యతగా రసీదు అందజేయడంతో పాటు ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదులు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రతి ఇంటికి ప్రజాపాలన దరఖాస్తులు ఉచితంగా అందచేస్తున్నామని చెప్పారు. ప్రజలు దళారుల మోసపూరిత మాటలను నమ్మొద్దని ఆమె సూచించారు. దరఖాస్తులు నింపుటకు ప్రజల సహాయార్థం ప్రతి కౌంటర్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుతో పాటు ప్రభుత్వ యంత్రాంగపు సలహాలు, సూచనలు అందిస్తున్నట్లు చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య వార్తలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటిని నమ్మొద్దని చెప్పారు. ఎవరైనా జిరాక్స్ అవసరం ఉంటే నామమాత్రపు అంటే ప్రస్తుతం ఉన్న ధర మాత్రమే తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదుతో పాటు సంబంధిత జిరాక్స్ కేంద్రం అనుమతులు రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిరాక్స్ కేంద్రాలపై పర్యవేక్షణ చేయాలని, ఎవరైనా ఎక్కువ వసూలు చేస్తే సంబంధిత తహసీల్దార్, ఎంపిడిఓ, ఆర్డిఓ కార్యాలయంలో పిర్యాదు చేయాలని చెప్పారు. 3వ రోజు న తేదీ 30వ తేదీన యధావిధిగా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయని ఆమె చెప్పారు.

# గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

– గురుకుల కార్యదర్శి డాక్టర్ ఇ.నికోలస్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశమునకై 2024–25 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు గురుకుల కార్యదర్శి డాక్టర్ ఇ.నికోలస్ తెలిపారు. గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశంపై ఆయన శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీసేందుకు ఎస్సి, ఎస్టి, బిసి, జనరల్ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పినట్లు చెప్పారు. ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న ఈ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశమునకై తేది. 11-02-2024 న ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు అన్ని జిల్లాలలో (ఎంపిక చేయబడిన కేంద్రాలలో) ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని చెప్పారు. అభ్యర్థులు దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలని, అన్ని వివరాలకు, ప్రాస్పెక్టస్ కొరకు http://tswrels.ac.in http://tgtwgurukulam.telangana.gov.in http://mjptbcwreis.telangana.gov.in http://tgcet.cgg.gov.in ల ద్వారా తెలుసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని ఈ నెల 18 నుండి జనవరి,6 –2024 వరకు ఆన్లైన్లో రూ.100/– రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చును. ఒక ఫోన్ నెంబర్ తో ఒక దరఖాస్తు మాత్రమే చేయవచ్చును. అభ్యర్థికి బదులుగా వేరేవారి ఫోటోలు పెట్టి దరఖాస్తు చేసినచో అట్టి వారిపై సెక్షన్ 416 ఆఫ్ ఐపిసి 1860 ప్రకారం క్రిమినల్ చర్యలు చేపట్టబడును. విద్యార్థుల ఎంపికకు పాత జిల్లా ఒక యూనిట్ గా పరిగణింపబడుతుంది. ఇతర సమాచారం కొరకు హెల్ప్ లైన్ నెంబర్ 1800 425 45678 ని లేదా ప్రాస్పెక్టర్స్ పేర్కొన్న సంబంధిత జిల్లా ప్రధానాచార్యులను 9704550206 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని (ఉ.10:30 గం.ల నుండి సా.5:00 గం.ల వరకు). 2023–2024 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. (విద్యార్థినీ/ విద్యార్థులు ఈ సంవత్సరం 4వ తరగతి చదువుతున్నట్లుగా ధ్రువీకరణ పత్రాన్ని అనగా బోనఫైడ్ / స్టడీ సర్టిఫికెట్ అప్లోడ్ చేయవలసి ఉంటుందని చెప్పారు.

# విద్యుత్ కొరత రాకుండా బొగ్గు ఉత్పత్తి చేయండి

**– రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి**
**– ఒడిశా నైని బొగ్గు బ్లాక్ ను ప్రారంభించేందుకు ఫోకస్ పెట్టండి**
**– కార్మికుల సంక్షేమాన్ని విస్మరించొద్దు**
**– రాష్ట్ర సచివాలయంలో అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – వేసవిలో విద్యుత్ కొరత రాకుండా రాష్ట్రంలో అన్ని థర్మల్ కేంద్రాలకు, ఇతర రాష్ట్రాల్లోని థర్మల్ కేంద్రాలకు బొగ్గును నిరంతరాయంగా ఉత్పత్తి చేసి రవాణా చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సింగరేణిలోని అన్ని విభాగాలపై సమగ్రంగా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సింగరేణి ఉపరితల భూగర్భగనులు మరియు నూతన ప్రాజెక్టులు, సింగరేణి థర్మల్ ప్రాజెక్టు, సోలార్ ప్రాజెక్టులు, మిషనరీ వినియోగం, బొగ్గు మార్కెటింగ్, రవాణా పై ఆయా విభాగాల డైరెక్టర్ల ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. అలాగే సంస్థ ఆర్థిక స్థితిగతులు, ఉద్యోగ కల్పన, కార్మిక సంక్షేమం, సిఎస్ఆర్ నిధుల కేటాయింపు తదితర అంశాల పైన సమీక్షించారు. 2023– 24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు ఇప్పటి వరకు సాధించిన ప్రగతి గురించి అధికారులు వివరించారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం వేలం పెట్టిన బొగ్గు బ్లాకుల వివరాలు గురించి క్షుణ్ణంగా తెలుసుకుని దానిపై చేపట్టాల్సిన కార్యాచరణ గురించి దిశ నిర్దేశం చేశారు. అదే విధంగా ఒడిశాలో సింగరేణి కాలరీస్ సంస్థకు కేటాయించిన నైని బొగ్గు బ్లాకు ప్రారంభించడానికి ఎదురవుతున్న అవాంతరాలపై చర్చించారు. ఒడిశా నైనీ బ్లాకులో బొగ్గు ఉత్పత్తి కోసం కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ, ఒడిషా ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా అధికారులకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో బొగ్గుబ్లాక్‌లను వేలం వేయడాన్ని అన్ని కార్మిక సంఘాలు సంయుక్తంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో దీనిపైన సంస్థకు మేలు జరిగేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని డిప్యూటీ సీఎంకు అధికారులు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో సింగరేణిని మరింత విస్తరించడానికి బొగ్గు మైనింగ్ కాకుండా ఇతర ఖనిజ అన్వేషణకు రూపొందించిన ప్రణాళికలు ఏమైనా ఉన్నాయాని అధికారులను అడిగారు. రాష్ట్ర విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని పేర్కొనడంతో సంబంధిత అధికారుల సూచనల మేరకు బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సాధ్యా సాధ్యాలపై అధ్యయనం చేయడం జరిగిందని వివరించారు.

– కార్మిక సంక్షేమంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టండి

సింగరేణి కాలరీస్ సంస్థలు పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం పైన ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఆయన ఆదేశించారు. కార్మికులకు సంస్థ ద్వారా అందిస్తున్న అలవెన్స్‌లు, వైద్య సదుపాయం అందిస్తున్న ఇతర సంక్షేమ కార్యక్రమాల గురించి ఆరా తీశారు. కారుణ్య నియామకాల నియామకాల కోసం జరుగుతున్న మెడికల్ బోర్డు ప్రక్రియ గురించి కులంకుశంగా తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్, డైరెక్టర్లు ఎన్.బలరామ్ (పర్సనల్, ఫైనాన్స్), డి.సత్యనారాయణరావు (ఈ అండ్ ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి.వెంకటేశ్వర్ రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) జి.ఆల్విన్, జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎం.సురేష్, వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు స్వీట్లు పంచిన ఏఐటీయూసి నాయకులు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థలో మొన్న జరిగిన గుర్తింపు సంఘ ఎన్నికలలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటిసయూసిని గెలిపించి గుర్తింపు కార్మిక సంఘంగా నిలబెట్టిన కార్మికులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేసి స్వీట్లు అందచేశారు. శుక్రవారం సింగరేణి మెయిన్ ఆస్పత్రి, మెయిన్ వర్క్ షాప్ లో కార్మికులను కలుసుకొని కార్మికులు సంస్థ, కార్మికుల హక్కుల పరిరక్షనకై తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని అనునిత్యం కార్మికుల పక్షాన ఉండి పనిచేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ ఆర్గ నైజింగ్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, క్రిస్టోఫర్, అనంత లక్ష్మి, బి.శ్రీను, ఎస్.రాము, ఏ.లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలంపాడు గ్రామసభను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డా రాంబాబు





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – టేకులపల్లి మండలంముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను శుక్రవారం అదనపు కలెక్టర్ డా రాంబాబు ఆకస్మిక తనిఖీ చేసి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి ప్రజాపాలన దరఖాస్తు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. దరఖాస్తు నింపుటలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే హెల్ప్ డెస్క్‌లో కానీ మహిళా సంఘాలు, అంగన్వాడి సిబ్బంది సేవలను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, సీడీపీఓ తారా, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై గ్రామసభలో అధికారులకు కారం శ్రీరాములు వినతి



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని జగ్గారం గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజా పాలన గ్రామసభలో మొద్దులగూడెం గ్రామానికి చెందిన పలు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు కారం శ్రీరాములు, మండల అభివృద్ధి అధికారి నాగేశ్వరరావుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, గురువాయుగుడి జగ్గారం గ్రామాలలో అంగన్వాడీ భవనాలు నిర్మించాలని, వ్యవసాయ భూములకు ఉపాధి హామీ ద్వారా రోడ్ల నిర్మించాలని, స్మశాన వాటిక భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని అట్టి భూమిని స్మశానవాటికకు కేటాయించాలని వినతి పత్రంలో కోరినట్లు కారం శ్రీరాములు తెలిపారు వినతి పత్రం అందించిన వారిలో గ్రామ పెద్దలు మడకం నరసరావు, కారం వసంతరావు,మహేష్ వెంకటేశ్వరరావు, నాగేశ్వరావు,సూరప్ప, నీలయ్య తదితరులున్నారు.

# పాల్వంచ రూరల్ ఎస్సైగా శ్రీనివాస్

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచ రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్సై బి.శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన శ్రీనివాస్‌ను జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్.జి పాల్వంచ రూరల్ ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్పి నుండి వచ్చిన ఉత్తర్వులు అందుకున్న ఆయన వెనువెంటనే పాల్వంచ రూరల్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతు స్వీకరించారు.



# నేడు అయోధ్య స్వామి వారి సేవిత అక్షింతలతో శోభాయాత్ర

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు చుంచుపల్లి మండలపరిధిలోని విద్యానగర్ ఆంజనేయస్వామి దేవాలయం నుండి మొర్రేడు బ్రిడ్జి వద్ద గల హనుమాన్ దేవాలయం వరకు అయోధ్య శ్రీ రామచంద్ర స్వామి వారి సేవిత పవిత్ర అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర కొత్తగూడెం ప్రముఖ్ వందనపు శ్రీధర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 500 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తరువాత




హిందువుల పోరాట ఫలితంగా అయోధ్యలో రామాలయం నిర్మించుకుంటున్నామని, వందల యేళ్ళ తరువాత, ఎన్నో తరాలు కళలు కన్నా దక్కని అదృష్టం మన తరానికి దక్కిందన్నారు. ఇందులో భాగంగా గతంలో అయోధ్య రామాలయ నిర్మాణానికి నిధి సేకరించామని, ఇప్పుడు స్వామి వారి అక్షింతలు ఇంటింటికీ పంచనున్నట్లు తెలిపారు. ఈ అదృష్టాన్ని అందరం పంచుకుంటూ ఈ శోభాయాత్రలో అన్నీ హిందూ సంస్థల కార్యకర్తలు, ధార్మిక వాధులు, హిందుత్వ వాధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించి స్వీకరించిన జడ్పీ చైర్మన్



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతీలో ప్రజా పరిపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ పర్యవేక్షించి అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. అవసరమైతే ఇంకా కౌంటర్లు పెంచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఆర్ఐ, సర్పంచ్, ఉప సర్పంచ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో అందరికి 6 గ్యారంటీలు అందుతాయి

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



కొత్తగూడెం ( ) ఆరు గ్యారంటీ దరఖాస్తు స్వీకరణను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ప్రజల ప్రభుత్వం అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజల దగ్గరికే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. అర్హత ఉన్నవారందరూ దరఖాస్తు చేసుకోవచ్చునీ, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాకుండా ఉంటే బాగుండని బీఆర్ఎస్ అనుకుంటోందనీ, తొమ్మిదేళ్లలో ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇవ్వని ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదనీ విమర్శించారు. పేదలకు పంచిన భూములను గత ప్రభుత్వం లాక్కుందని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో నిరుపేదలకు భూములు అసైన్ చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వాటిని అమ్ముకున్నారని ఆరోపించారు. గ్యారెంటీ స్కీమ్ అమలు కోసం ప్రతి గ్రామంలో కౌంటర్ ఉంటుందనీ అన్నారు. జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారనీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగా సీతారాములు సూచించారు. గత పాలకుల మాదిరి మా పార్టీలోకి వస్తేనే ఇల్లు, పెన్షన్ ఇస్తామనేది ఉండదని ఎన్నికలు అయిపోయాక రాజకీయాలు ఉండవని ప్రజలు అందరూ ప్రభుత్వానికి హక్కుదారులన్నారు.

# నేడే ఇల్లందులో భవ్య రామ భక్తులతో శోభాయాత్ర

**– బొద్దుల రాజేశ్వరరావు.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జనవరి 22న అయోధ్యలో జరిగే రామ మందిర ప్రారంభ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్యలో పూజ చేసిన అక్షింతలతో ఇల్లందు లో శనివారం జగదాంబ సెంటర్ లోని శ్రీ రామ మందిరం నుండి భవ్య రామ భక్తులతో శోభయాత్ర బయలుదేరి శ్రీ బాలాజీ రామ మందిరం రాందేవ్ బాబా ప్రాంగణం వరకు శోభాయాత్ర చేరుకుంటుందని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర మండల సమితి సమన్వయకర్త బొద్దుల రాజేశ్వరరావు అన్నారు. జనవరి 22న వ తేదీన అయోధ్యలో జరిగే రామ మందిర ప్రారంభ ప్రాణప్రతిష్ట సందర్భంగా భారతదేశంలోని ప్రతి గడపగడపకు రామ భక్తులతో శోభాయాత్ర జరుగుతుందన్నారు. ఇల్లందు పట్టణం, మండలంలోని 142 గ్రామాలలో 11 వందల కార్యకర్తలు సుమారు24 వేల గడపగడపకు జనవరి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు పంపిణీ చేయు లక్ష్యముతో ఇల్లందుకు వచ్చిన అక్షింతలను అయోధ్య దేవాలయం చిత్రపటను ఆహ్వాన పత్రము బాధ్యులకు అందజేస్తామని ఆయన తెలిపారు.శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రము ఇల్లందు సమితి గాయత్రి పరివార్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ తో పాటు అనేక ధార్మిక సంస్థలు తమ సేవలు అందిస్తున్నాయని బొద్దుల రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర మండల సహాయ సమన్వయకర్త రాము లోనియా,కార్యకర్తలు సంతోష్ శర్మ, వాసుదేవరావు, జయప్రకాష్, గురుకుల బాలకృష్ణ, మహిళా కార్యకర్తలు రచన ఖండేల్వాల్, మీనా కుమారి లాహొటి, బసంతి లాహొటి, పార్వతీజవర్, రేణుక తివారి, కొల్లిసుజాత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరామ అక్షింతలు పంపిణీ



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – అయోధ్య పుణ్యక్షేత్రంలో గల భవ్య రామ మందిరంలో బాలరాముని ప్రాణప్రతిష్టను పురస్కరించకొని శ్రీరామ పూజిత అక్షింతలను పినపాక మండల సీతంపేట గ్రామంలోని శ్రీరాజరాజేశ్వరి స్వామి అలయంలో శ్రీరామ పూజిత అక్షింతలను శ్రీరామ తీర్థక్షేత్ర పినపాక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏడుళ్ళబయ్యారం అడ్డరోడ్డు నుంచి శోభయాత్ర ఊరేగింపుగా భక్తులు తరలి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని ప్రతి గ్రామం నుండి వచ్చిన రామభక్తులకు శ్రీరామ తీర్థ క్షేత్ర కమిటీ ఆధ్వర్యంలో అక్షింతలు అందించడం జరిగింది. పవిత్ర శ్రీరామ అక్షింతలను ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికీ జనవరి1 నుంచి 15 తేదీ లోపు చేరవేయాలని కోరారు.అయోధ్య పుణ్యక్షేత్రంలో భవ్య రామ మందిరంలో బాలరాముని ప్రాణప్రతిష్టను పురస్కరించకొని జనవరి, 22 తేదీనా ప్రతి ఇంటి ముందు 5 దీపాలను వెలిగించాలని భక్తులను కోరారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కొప్పుల మల్లయ్య గౌడ్ మృతికి నివాళులర్పించిన మడత

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు పట్టణంలోని 8వ వార్డు కాకతీయనగర్‌కు చెందిన కొప్పుల మల్లయ్య గౌడ్ గత కొంత కాలంగ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ శుక్రవారం మృతుడు మల్లయ్య గౌడ్ ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మడత వెంకట్ గౌడ్ వెంట రేఖ రవిశంకర్, 9 వ వార్డు కౌన్సిలర్ రెళ్ళ నాగలక్ష్మి సత్యం, మాజీ కౌన్సిలర్ కమల్ కుమార్ కోరి, కంది సదానందం, సయ్యద్ బాబు జానీ, మామిడి శివ, పాలడుగు రాజశేఖర్, బొల్లం శీను గౌడ్, బజారు సత్యం గౌడ్, బొల్లం సంపత్ గౌడ్, బజారు యశ్వంత్ గౌడ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# సండ్రలబోడు పంచాయతీలో ప్రజాపాలన

**– ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని సండ్రల బోడు గ్రామ పంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని శుక్రవారం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించిన. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు పథకాలు వచ్చే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 28-12-2023 నుండి జనవరి 6-01-2024 వరకు ఉంటుందని అధికారులే నేరుగా ప్రజల వద్దకి వచ్చి దరఖాస్తులను స్వీకరిస్తారని చెప్పారు. ప్రజాపాలనలో మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు అప్లై చేసుకోవొచ్చు అని ఆయన అన్నారు అర్హుడైనా ప్రతి పేద కుటుంబాలకు ఈ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి పొంగులేటి ఆశీస్సులతోనే ఐఎన్‌టియుసి గెలుపు

**– ఎండి.రజాక్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో జరిగిన యూనియన్ ఎలక్షన్‌లో కొత్తగూడెం ఏరియాలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఐఎన్టీయూసీ విజయం సాధించిందని కొత్తగూడెం ఏరియా నాయకులు ఎం.డి.రజాక్ తెలిపారు. శుక్రవారం రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి శుక్రవారం ఏరియాలోని ఏరియా స్టోర్స్, ఏజెంట్ ఆఫీస్, పిఓ ఆఫీస్, రెస్క్యూస్టేషన్‌లలో ఉద్యోగులను మర్యాదపూర్వకంగా కలుసుకొనివారికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రజాక్‌ను సన్మానిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కే.నటరాజ్, శంభు కృష్ణారావు, డి.శ్రీనివాస్, బి.లక్ష్మయ్య, ఈ.లిఖిత్, నరేష్, నాగరాజు, వినయ్, కె.వి.సుబ్రహ్మణ్యం, మోయినుద్దీన్, నాగేశ్వరరావు, జోసఫ్కిషోర్, పెద్దలు, దుర్గా సింగ్, నరేష్, నాగసాయి సందీప్, రాంబాబు, నాగేశ్వరరావు , ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సలీం, ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ వేడుకలు

-ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న పి సుధాకర్

-విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండాను జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యంతో దేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. అధ్యయనం పోరాటం అనే నినాదంతో 1970 లోని కేరళ రాష్ట్రంలో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి సమస్యలపై నిరంతర పోరాడుతుందన్నారు దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా గుర్తింపు తెచ్చుకోవటంతో పాటు భగత్ సింగ్, చేగువేరా, అంబేత్కర్ స్ఫూర్తితో నిరంతరం దేశ సమైక్యత కోసం పోరాడుతుందన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలపై ఉద్యమించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తేజావత్ గణేష్, హరీష్ శ్రీను రాము అరవింద్, గణేష్ అనిల్, అజ్మత్, నవనీత, ఉదయశ్రీ, అశ్విని, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతాయి... ఎంపిపి మధు

-ప్రజా పాలన గ్రామ సభలో జాగ్రత్తగా వివరాలు రాయాలి..




**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ఆర్హులైన్ వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవ్వరిని ఇబ్బందులు పెట్టకుండా అధికారులు సహకరించాలని ఎంపిపి గోసు. మధు అన్నారు. మండలపరిష్యత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీఓ మహాలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి సుమ, ఎంపిపి గోసు. మధు అధికారులకు పలుసూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల వద్దకు చేరే ప్రజా పాలనను ఏమాత్రం అలసత్వం చేయకుండా ఆరు గ్యారంటీ పథకాలపై అవగాహన చేయని, సమస్యలను విన్నవించన వెంటనే పరిస్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం లక్ష్మీపురం, మేకలకుంట, చిన్నమునగాల, పెద్దమునగాల గ్రామలలో నిర్వహించిన ప్రజాపాలన సభలో పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో గల వివరాలను కులం, ఆదాయం ధ్రువపత్రాలను దరఖా స్తులకు జాతచేయనవసరం లేదని ప్రభుత్వం చెపుతున్న ఆలోచించకుండా మీసేవ కేంద్రాల చుట్టు బారులు తురుతు న్నారని గ్రామాలలో ప్రజాలనుచైతన్యం చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దరఖాస్తునింపేటప్పుడు జాగ్రత్త పాటిం చాలి అన్నారు. ఈ సభలో జడ్పిటిసి సభ్యులు పోట్ల. కవిత, తహశీల్దార్ తఫజల్ హుస్సేన్, సర్పంచులు పరికపల్లి. శ్రీను, స్వప్న, పద్మ, విద్యుత్ ఏ ఈ సురేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రుక్కి తండ గ్రామపంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమం

-అభయహస్తం ను అర్హులందరు సద్వినియోగం చేసుకోండి

- తాసిల్దార్ సిహే ఛ్ సుధాకర్, - స్పెషల్ ఆఫీసర్ కందుల రవిబాబు




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం లో భాగంగా మండల పరిధిలో రుక్కీతండా తండా గ్రామపంచాయతీ నందు గ్రామసభ దరఖాస్తుల సేకరణ కార్యక్రమం తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతిని ధులు, అధికారులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులకు అందాలనే ఉద్దేశంతో ఈ గ్రామ సభలు నిర్వహిం చడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలను అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకొని సంక్షేమ పథకాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. సర్పంచ్ లాకావత్ బీమా. మండల వ్యవసాయ శాఖ అధికారి బి తారా దేవి. ఏపీఎం కట్ట సురేంద్రబాబు. ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటమ్మ. పంచాయతీ కార్యదర్శి ఎల్ రాజేష్. తదితరులు పాల్గొన్నారు

# తమ్మినేని కృష్ణయ్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన క్రీస్తు,,శేషులు తమ్మినేని కృష్ణయ్య 2024, నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన సతీమణి తమ్మినేని మంగతాయి, కుమారుడు తమ్మినేని నవీన్–కృష్ణవేణి (కోడలు)తో కలిసి శుక్రవారం ఇంటి వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగతాయి మాట్లాడుతూ.. తన భర్త చనిపోయినప్పటికీ ప్రజల గుండెల్లో తన స్థానాన్ని పదిలంగా చిరస్థాయిగా నిలబెట్టుకున్నారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తమ కుటుంబం ఎల్లప్పుడు కృషి చేయడంతో పాటు గ్రామ ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు . ఈ కార్యక్రమంలో తమ్మినేని కృష్ణయ్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్కు చెందిన ఏఐవైఎఫ్ (అఖిల భారత యువజన సమైక్య సభ్యుడు) రెబ్బగొండ్ల గోపి రూ.60 వేల విలువగల సీఎం ఆర్ఎఫ్ చెక్కును స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అందుకున్నాడు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స ఖర్చులకోసం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసు ద్వారా దరఖాస్తు చేసుకోగా...సీఎంవో నుంచి గత ప్రభుత్వంలో మంజూరు అయ్యింది. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, సిపిఐ నాయకులు దండి రంగారావు , వెంపటి రాము, తదితరులు పాల్గొన్నారు

# బొల్లికొండ గురవయ్య అనారోగ్యంతో మృతి

-మృతదేహాన్ని సందర్శించిన పలువురు నాయకులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని గువ్వల గూడెం గ్రామంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షులు బొల్లికొండ వెంకటనారాయణ తండ్రి బొల్లికొండ గురవయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతదేహాన్ని వివిధ పార్టీలకు సంబంధించిన, ఎమ్మార్పీఎస్ కు సంబంధించిన పలువురు నాయకులు పరామర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. గురవయ్య కుమారులు వెంకట్ నారాయణ, ప్రభాకర్ ను కుటుంబ సభ్యులను పలువురు కలిసి పరామర్శించి సంతాపం సానుభూతిని తెలియజేశారు. పరమశించిన వారిలో వివిధ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు, బంధువులు, స్నేహితులు, రక్తసంబంధీకులు తదితరులు పాల్గొన్నారు.

# “ దివ్యాంగులకు” సేవ చేయటం అభినందనీయం

## - పెనుగొండ ఉపేందర్ రావు




వైరాసూర్యమేజర్ న్యూస్ః-

“పుట్టిన భూమిని” పెరిగిన భూమిని” మర్చిపోకుండా విదేశాల్లో స్థిరపడి “మాతృభూమి” లోని నిరుపేదలైన దివ్యాంగులకు సేవ చేయటం చాలా అభినందనీయమని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. బోనకల్లు మానసిక వికలాంగుల కేంద్రం నందు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో ఖమ్మం కు చెందిన శ్రీరామనేని శ్రీనాథ్ ప్రణీత గార్ల కుమారుడు చిరంజీవి మోక్షిత్ కెనడాలో నివసిస్తూ మాతృభూమికి వచ్చిన సందర్భంగా బోనకల్లు మానసిక వికలాంగుల కేంద్రం నందు దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతోపాటుగా 6000/- రూపాయలు నగదును ఇతర ఖర్చుల నిమిత్తం అందించడమైనది ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు డాక్టర్ పెంట్యాల భాస్కరరావు, కట్ల సురేష్ శ్రీరామనేని నాగేశ్వరరావు, నిర్మల, ప్రణీత, చిరంజీవి మోక్షిత్ మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకులు బిజిలి తదితరులు పాల్గొనినారు.

# 99వ వార్షికోత్సవ రెడ్ షర్ట్ కవాతును జయప్రదం చేయండి .....

## -సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్..



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

సిపిఐ 99 వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం ఖమ్మం లో జరిగే రెడ్ షర్ట్ కవాత్ ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం చింతకాని మండల పరిధిలోని బస్వాపురం, నేరడ, నాగిలిగొండ,ప్రొద్దుటూరు, కోమట్లగూడెం తదితర గ్రామాల్లో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ఖమ్మంలో పెవీలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్, జడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా ఇందిరానగర్ పర్ణశాల వద్ద గల సిపిఐ పైలాన్ వరకు ప్రదర్శన సాగుతుందన్నారు. 99 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు పార్టీ పతాకాలతో కవాతు చేయనున్నారని తెలిపారు .అనంతరం ఇందిరానగర్ వద్ద జరిగే బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ,ఏపూరి రవీంద్రబాబు,కొండపర్తి గోవిందరావు పార్టీ మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జునరావు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు, పార్టీ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు. అబ్బూరి మహేష్, మండల నాయకులు మార్గం శ్రీను ,అవులూరి రామిరెడ్డి ,పావులూరి కొండలు తదితరులు పాల్గొన్నారు.

# విందులు, వినోదాలు, చిందులు వద్దు

## -నిండైనా జీవితానికై ఉధ్యమిద్దాం -పి. వై.ఎల్, పి.డి.ఎస్. యు

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)

సామ్రాజ్యవాద విష సంస్కృతిని విద్యార్థులు యువకులు వ్యతిరేకించాలని ,మందులు, చిందులు వద్దు నిండైన జీవితం కై పోరాడుదాం అనే అంశంపై పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ సింగ్ అధ్యక్షతన నయా బజార్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో పి.వై ఎల్,పి. డి . ఎస్.యు ఆద్వర్యం లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ యువతి యువకులు నూతన సంవత్సర వేడుకల పేరిట “మద్యం తాగుతూ, విందులు చేసుకుంటూ, వినోదంలో చిందులు వేస్తున్నారనీ ఆ ఒక్క రోజే ఆనందం దొరికింది అనే విధంగా వేడుకలు చేసుకుంటూ వాహనాలను వేగంగా నడిపి తమ నిండైన ప్రాణాలను తీసుకుంటున్నారన్నారు. తమ తల్లి తండ్రులు కన్న కలల్ని వ్యర్థం చేస్తున్నారనీ అలా కాకుండా ఈ సంవత్సరం . సామ్రాజ్య వాద సంస్కృతికి దగ్గరపడకుండా, శ్రమ తత్వాన్ని అలవర్చుకొని, నాణ్యమైన విద్య కై ఉద్యోగ ఉపాధి అవకాశాలకై నిండైన భవిష్యత్తుకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మందా సురేష్ పి వై ఎల్ పిడిఎస్యు జిల్లా నాయకులు చందు కరుణ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో జ్ఞాన సరస్వతి మాత విగ్రహ ఆవిష్కరణ

## -10వ తరగతి పిల్లలకు లాంగ్ నోట్ బుక్స్ పంపిణీ -పాఠశాలలో వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు పదివేల ఆర్థిక సాయం -కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు -ఇంటర్నేషనల్ ఆఫీసర్ వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

వసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి వన్ జీరో సిక్స్ ఏ రీజియన్ ఫైవ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి, మరియు వనిత భక్త రామదాసు నేలకొండపల్లి, మరియు 2023 నేలకొండపల్లి వారి ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు గురుకుల పాఠశాలలో జ్ఞాన సరస్వతి మాత విగ్రహ ఆవిష్కరణ. నేలకొండపల్లి ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మహాత్మా గాంధీ,జ్ఞాన సరస్వతి మాత విగ్రహావిష్కరణ టెన్త్ క్లాస్ పిల్లలకి లాంగ్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. పిల్లలకు గ్లూకోవీ టా సుగుణ బేకరీ మాటూరి సుబ్రహ్మణ్యం పంపిణీ చేశారు. జిల్లా గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరావు గురుకుల పాఠశాలలో వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు పదివేల రూపాయలు విరాళం ప్రకటించారు. నేలకొండపల్లి ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో పిల్లలు కూర్చోవడానికి ఖమ్మం టౌన్ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి పట్టాలు ఏర్పాటు చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లా ఆఫీసర్, కోరట్లగూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి, క్యాబినెట్ సెక్రటరీ దారా మల్లికార్జునరావు,ట్రెజరర్ ధారా నరసింహారావు,వైస్ గవర్నర్ గుమ్మడ వల్లి శ్రీనివాస్,ఖమ్మం టౌన్ అధ్యక్షులు గోళ్ల రాధాకృష్ణ, మాశెట్టి వర ప్రసాద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఈ ప్రమీల,పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి సుధాకర్, నెలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గొపగాని రమేష్ రీజియన్ చైర్మన్ దాసపాటి చంద్రశేఖర్ రీజియన్ సెక్రటరీ కొత్త రాణి, జోన్ చైర్పర్సన్ షరాబు పవన్,తెల్లాకుల జయ,కొత్త కరుణ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు,కొత్త సోమశేఖర్,దోసపాటి ఉషారాణి,కార్యదర్శులు పసుమర్తి శ్రీనివాస్,బొనగిరి రామసేసయ్య ,చారు గుండ్ల స్వాతి కోశాధికారులు దోసపాటి కళ్యాణి, దేవరశెట్టి కృష్ణ సిద్ధార్థ పాఠశాల సంబంధించిన అధ్యాపకులు మరియు వాసవి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వర్తించిన వాసవి క్లబ్ లీడర్స్ ని ఆఫీసర్స్ ని వీరికి సహకరించిన స్కూల్ అధ్యాపకులనీ,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు అభినందనలు తెలియజేశారు .2024 వ సంవత్సరంలో నూతనంగా ఎన్నికైన టీమ్స్. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు కోటి రూపాయలు సేవా కార్యక్రమచేయాలని కోరారు.

# ప్రతి పల్లెలో ప్రజా పాలన కార్యక్రమం

## -అత్యధిక సంఖ్యలో ప్రజలు గ్రామ సభలకు హాజరు, -పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరామ్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని కొత్త కొత్తూరు,బుద్ధారం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరామ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో గ్రామ సభల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో పాల్గొని సహకరించాలని కోరారు. అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు సరిపోతుందని వెల్లడించారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమాల్ రెడ్డి, ఎంపీఓ శివ,కొత్త కొత్తూరు సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, బుద్ధారం సర్పంచ్ సామినేని శిరీష,గ్రామ పెద్దలు వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ,సామినేని వాసు,సెక్రెటరీ నాగేంద్రబాబు,ఎస్.కె ఇబ్రహీం,సుధాకర్,ఆరికట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.